***RELEASED FROM***
***CPI(M) State Office***
H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 24 ఫిబ్రవరి, 2021.

## పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్ ధరలను తగ్గించాలి
## 26వ తేదీ నిరసనలకు పిలుపు

**- వామపక్షాలు**

పెట్రోలు ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకాల పెంపును కేంద్రం తక్షణం ఉపసంహరించుకోవాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. దీనికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా 26వ తేదీన నిరసన కార్యక్రమాలు చేయాలని ప్రజలకు పిలుపునిస్తున్నాయి.

అంతర్జాతీయంగా చమురు ధరలు క్షీణిస్తున్న సమయంలో ఎక్సైజ్ సుంకాలను పెంచుకుంటూ పోవడం దారుణం. దాదాపు వంద రూపాయలకు చేరుకున్న లీటరు పెట్రోలు ధరలు 38% ఎక్సైజ్ సుంకాలే.

మోడీ ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చినప్పటినుండి ఇప్పటి వరకు పెట్రో ఉత్పత్తులపై 217% మేర పన్ను విధించింది. కార్పొరేట్లకు, సంపన్నులకు, ఆశ్రిత పెట్టుబడిదారులకు లాభాలు చేకూరుస్తూ ప్రజలపై భారాలు వేయడం ద్వారా వాటిని పూడ్చుకోవాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోంది. కరోనా మహమ్మారితో ఉపాధి పోయి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న ప్రజలపై పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచడం మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా ఉంది.

పెట్రోలియం ఉత్పత్తుల ధరల పెంపు వలన రవాణా వ్యయం పెరిగి నిత్యావసర వస్తువుల ధరలకు మరింత ఆజ్యం పోస్తుంది.

కావున తక్షణమే కేంద్ర ప్రభుత్వం పెంచిన ఎక్సైజ్ సుంకాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. పెట్రోలు ఉత్పత్తుల ధరల పెంపుదలకు నిరసనగా ఈ నెల 26వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమం చేయాలని ప్రజలకు పిలుపునిస్తున్నాయి.

(కె.రామకృష్ణ)
సిపిఐ

(పెనుమల్లి మధు)
సిపిఐ(యం)

(వై.సాంబశివరావు)
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

(జాస్తి కిషోర్‌బాబు)
సిపిఐ(యంఎల్)

(కాటం నాగభూషణం)
యంసిపిఐ(యు)

(బి.బంగార్‌రావ్)
సిపిఐ(యంఎల్) లిబరేషన్

(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

(బి.ఎస్. అమర్‌నాథ్)
యస్‌యుసిఐ(సి)

(పి.వి.సుందరరామరాజు)
ఫార్వర్డ్‌బ్లాక్

(జానకి రాములు)
రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ